రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

తేదీ: జనవరి 28, 2014

# రాహుల్ గాంధితో ముఖాముఖి

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

రాహుల్ గాంధితో అర్నబ్ గోస్వామి చేసిన ముఖాముఖి (ఇంటర్వ్యూ) విలేఖరులకొక గొప్ప గుణపాఠం. అతిధిని తనకు తానుగానే మాట్లాడనివ్వడంలో చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అలా మాట్లాడడం వలన అతిధి తనకున్న లోపాలను తానే బహిర్గతం చేస్తారు.

ముఖాముఖిని చూసి, దాని తర్జుమా ప్రతిని చదివినపుడు నాకు ఉత్పన్నమయిన ఒక ప్రశ్న ఏమిటంటే, "ఈ దేశానికి రాహుల్ గాంధి ఇవ్వగలిగినది ఏమిటి?" లేక "ఆయన వివరాల్లోకి వెళ్ళడానికి కలవర పడుతుండడంతో, సాధారణ భావాలను మాత్రమే ప్రకటించారా."

ఆయన ముఖాముఖిలో చేసిన కొన్ని వ్యాఖ్యలను గురించి నేను ప్రస్తావిస్తాను.

## కాంగ్రెస్ కి ప్రధాన మంత్రిత్వ అభ్యర్థి ఎందుకు లేరు?

దానికి జవాబు స్పష్టంగా ఒప్పించెట్టుగా లేదు. ప్రధాన మంత్రి ఎవరు అనేది పాలిత పార్టీ ఎం.పి.లు మాత్రమే నిర్ణయిస్తారని, అని మనందరికీ తెలుసు. షాడో ప్రధాన మంత్రిని ప్రకటించడం అనేది రాజ్యాంగబద్ధం కానిది, రాజ్యాంగానికతీతం కూడా కాదు, అని మనందరికీ తెలుసు. ఇది ప్రపంచమంతా జరుగుతుంది.

## వ్యవస్థను మార్చడం, ప్రజలకు అధికార కల్పనపై చేసిన వ్యాఖ్య

మనది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం. అది భారత దేశానికి సరిగ్గా అనుకూలమైన వ్యవస్థ. రాహుల్ గాంధి మదిలో ఉన్న ప్రత్యామ్నాయ వ్యవస్థ ఏమిటి? ఆయన ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తున్నట్టు, దానిని ఇంకా పారదర్శకం చేయడాన్ని, ఆర్.టి.ఐ. ని, ప్రజలకు అధికారం కట్టబెట్టడాన్ని నమ్ముతారట. అవన్నీ అతనికి నరేంద్ర మోడీతో ఉన్న భిన్నాభిప్రాయాలు. ఇవి నిజానికి తీవ్రమైన విబేధాలు అని నేను అనుకోవడంలేదు. భారత రాజకీయాల్లో ఉన్న వారు ప్రతిఒక్కరు ప్రజాస్వామ్యాన్ని, పారదర్శకతను, ప్రజాదికరాన్ని నమ్మాలి.

అభ్యర్థులను కొందరే నిర్ణయించడం కాంగ్రెస్ పార్టీ విషయంలో నిజం కావచ్చు. బీజేపీలో బ్లాకు శాఖలు, జిల్లా శాఖలు అభ్యర్థి జాబితాను రాష్ట్ర శాఖకు పంపుతాయి. రాష్ట్ర శాఖలు వాటిని పార్టీ యొక్క కేంద్ర ఎన్నికల కమిటీకి పంపుతాయి. పూర్తి సంప్రదింపుల తరువాత అభ్యర్థిని ఖాయం చేస్తారు. ప్రధాన మంత్రిత్వ అభ్యర్థి విషయంలో కూడా, ఒక అనధికారిక ప్రక్రియలో అందరు పార్టీ నాయకులను పార్టీ ముందు, ప్రజల ముందు, హాజరు పరుస్తారు, ఆ తరువాత వారిలో అందరికంటే సరిపడేవారిని అభ్యర్థిగా ప్రకటిస్తారు. కానీ కాంగ్రెస్ పార్టీ యొక్క నిజమైన ప్రధాన మంత్రిత్వ అభ్యర్థిని అతను ఏ కుటుంబానికి చెందిన వాడనే ఆధారంపై నిర్ణయిస్తారు. అదే రాహుల్ గాంధి మరే ఇతర రాజకీయ పార్టీకి చెందిఉన్నా ఇప్పటికి ఆయన పార్టీ అధికారి అవడానికే పాటుపడుతూ ఉండేవారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో రావలసిన మార్పులను గురించి చింతించాలి, మొత్తం వ్యవస్థను మార్చేందుకు కాదు.

భారత దేశాన్ని పారిశ్రామిక కూడలిలా చేయడం, దానిని చైనాతో పోల్చడంపై

దీనిని సాధించడానికి గత పదేన్లుగా యు.పి.ఎ. ప్రభుత్వం ఏమి చేసింది? చైనా యొక్క మౌలిక సామర్థ్యం ఏమిటంటే తక్కువ ధర ఉత్పత్తులు. వినియోగదారులు తక్కువ ధరకు దొరికే వస్తువులకు ప్రాధాన్యత ఇస్తారు. భారత పరిశ్రమలను పోటీకి సిద్ధం చేయడానికి, ఆ రంగాన్ని తక్కువ వడ్డీ రుణాలు, ప్రపంచంలోనే అధునాతనమైన మౌళిక సదుపాయాలు, వినియోగ వస్తువులను, ముఖ్యంగా విద్యుత్తు, వ్యాపార వనరులను, తక్కువ ధరకు అందచేయడం, ప్రపంచంలో పోటీ పడగలిగే పన్నుల విధానం, త్వరిత గతిన నిర్ణయాలు, వెసలుబాటు కలిగిన కార్మిక విధానాల ద్వారా వారిని ఉత్తేజపరచాలి. వాటిలో చివర అంశం రాజకీయంగా పెద్ద సవాలు అయినప్పటికీ, ఇతర అవసరమైన సంస్కరణలకోసం యు.పి.ఎ. ప్రభుత్వం ఒక్క అంగుళం అయినా కదిలిందా? దానికి స్పష్టమైన జవాబు, “లేదు” అనసేది మాత్రమే.

1984లోని కల్లోలాలు, గుజరాత్ లో 2002 కల్లోలాలకు చేసిన పోలిక

1984 నాటి నినాదం “ప్రాణానికి ప్రాణం” అని, అది అక్టోబరు 31, 1984 నాడు మధ్యాహ్నం ఎ.ఐ.ఐ.ఎం.ఎస్. లో శ్రీమతి ఇందిరా గాంధి గారి మృత దేహం ఉండగా మొదలు పెట్టిన నినాదం. కాంగ్రెస్ నాయకులు గుంపులకు నాయకత్వం వహిస్తూ కనిపించారు. కొన్ని వేల ప్రాంతాల్లో సిక్కులను ఊచకోత కోశారు. పోలీసులు గుంపులను చెదరగొట్టడానికి ఒక్క తుపాకి గుండును కూడా పేల్చలేదు. ఆ కేసులను విచారించలేదు. ఒక

పరిశోధక కమిటీని న్యామించారు, అది ఒక భూటకపు నివేదికను సమర్పించింది. ఆ కమిటీకి అధ్యక్షత వహించిన జడ్జీ ఆ తరువాత కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్య సభ సభ్యులుగా నియమితులయ్యారు. ఇప్పటికీ బాధితులకు న్యాయం జరగలేదు.

గుజరాతులో వేల మందిని అదుపులోకి తీసుకొన్నారు. పూర్తిగా చుట్టుముట్టబడిన పోలీసులు పలు ప్రాంతాల్లో కాల్పులు జరిపారు. దాదాపు  300 మంది ఆందోళన కారులు పోలీసు కాల్పుల్లో చనిపోయారు. కొన్ని వేల కేసులను కోర్టుల్లో నమోదు చేసారు. వందల మందిని కోర్టులు శిక్షించాయి. రాష్ట్ర ముఖ్య మంత్రి వ్యక్తిగతంగా చాలా విచారణలను ఎదుర్కొన్నారు, దానిలో సుప్రీం కోర్టు నియమించిన ఎస్.ఐ.టి. ఒకటి, దానికికూడా అతనికి వ్యతిరేకముగా ఎటువంటి సాక్ష్యమూ దొరకలేదు.

1984లో ప్రభుత్వ ప్రమేయం లేదని రాహుల్ గాంధికి ఎలా తెలిసింది?

<u>అవినీతిపై</u>

కాంగ్రెస్ పార్టీ ఒక శిక్షించబడిన బీహారు నాయకునితో పొత్తు పెట్టుకొన్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ లేకుండా ఆర్.జె.డి. పార్టీ లేదు. హిమాచల్ ప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ వీర భద్ర సింగు గారిపై వచ్చిన అవినీతి ఆరోపణలు ముందుకు వచ్చినపుడు రాహుల్ గాంధి ముఖం చాటేసారు. మహారాష్ట్ర గత ముఖ్య మంత్రి అశోక్ చవాన్ ను ఒక వైపు శిక్ష నుండి తప్పిస్తూ ఉంటే, మరోపైపు ఈయన ప్రజా జీవనంలో నైతిక విలువలను గురించి మాట్లాడుతారు.  2జి స్పెక్ట్రం కేటాయింపుల, బొగు క్షేత్రాల కేటాయింపుల విషయాల్లో ఇతను మాట్లాడకుండా ఉండాలని నిశ్చయించారు. కొన్ని చట్టాలను చేసేస్తే అవినీతిని అవే అరికడుతాయని ఆయన విశ్వసిస్తారు.

<u>ముఖాముఖిలో అతి సంచలన వ్యాఖ్య</u>

“నేను వంశ పారంపర్య విధానానికి పూర్తిగా వ్యతిరేకం, నన్ను చూసిన వారికేవరికైనా ఇది తెలుసు, దానిని అర్థం చేసుకొంటారు,” అని రాహుల్ గాంధి ముఖాముఖిలో అన్నారు. ఖచ్చితంగా, శ్రీ గాంధి గారూ,  దానిని నమ్మమని మాత్రం భారత దేశాన్ని కోరకండి.

✲✲✲✲✲